క్లుప్తంగా

ఎలైట్ స్కూల్‌లో స్నాతకోత్సవం



హన్మకొండ: హనుమకొండ టీఎన్జీవోస్ కాలనీ -2 వంద అడుగుల రోడ్డులోని ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి స్కూల్ చైర్మన్ మాడుగుల రాజిరెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ మాడుగుల హరితారెడ్డి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

సేవ చేయడం అందరి బాధ్యత

హన్మకొండ అర్బన్: సమాజానికి సేవ చేయడం ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా, కర్తవ్యంగా భావించాలని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కడియం కావ్య అన్నారు. నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంబేడ్కర్ భావనలు, రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో అవకాశాలు అందుకోలేకపోయిన వర్గాలకు అండగా నిలవడం.. అంబేడ్కర్‌కు తామిచ్చే ఘననివాళి అని అన్నారు. మానసిక దివ్యాంగులకు మల్లికాంబ మనోవికాస కేంద్ర నిర్వాహకులు చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో మల్లికాంబ కేంద్ర నిర్వాహకురాలు రామలీల, సదానందం, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

నెట్‌లో హిమబిందు అర్హత



కేయూ క్యాంపస్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్వహించిన నేషనల్ ఎలిజిబులిటీ పరీక్ష ఫలితాల్లో ఖిలా వరంగల్ మధ్యకోటకు చెందిన బండి హిమబిందు అర్హత సాధించారు. దేశవ్యాపితంగా 83 విభాగాల్లో ఈ టెస్టు నిర్వహించగా 8.35లక్షల మంది నెట్ పరీక్షకు హాజరయ్యారు. లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో హిమబిందు నెట్ పరీక్ష రాయగా, ఆల్ ఇండియా లెవల్‌లో ఓబీసీ విభాగంలో ఆమె అర్హత సాధించిన 30మందిలో ఒకరుగా నిలిచారు.

జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడి ఎన్నిక

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయ ప్రాంగణంలో హనుమకొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షుడి ఎన్నిక శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా అనుమాల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోయేషన్ కార్యవర్గ సభ్యులు సదానందం, బి.శ్రీనివాస్‌రావు, శ్యాంసుందర్, శ్రీనివాస్, బి.సునీల్, ఎండీ.జాఫర్, కె.భానుమూర్తి, మహబూబ్‌ఖాన్, కె.వెంకటేశ్వర్లు, రాములు గౌడ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్త

మడికొండ: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మడికొండ ఇన్‌స్పెక్టర్ వేణు అన్నారు. సైబర్ నేరాలపై పోలీసు కళాజాతా బృందం ఆధ్వర్యంలో మడికొండలోని ఏకశిల పాఠశాలలో ప్రజలకు మూఢనమ్మకాలపై శుక్రవారం రాత్రి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు నర్సింగరావు, దివ్య, పోలీసు సిబ్బంది, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక



ఖిలా వరంగల్: శాంతి, మత సామరస్యానికి నిదర్శనం రంజాన్ మాసంలోని ఉపవాస దీక్ష అని దూపకుంట మాజీ సర్పంచ్ మండ కిషన్, ఈద్గా మసీద్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. రంజాన్‌ను పురస్కరించుకొని వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఖిలా వరంగల్ ఈద్గా మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, పాషా, ఎండీ.హుస్సేన్ అలీ, సర్వర్, అమ్జద్, మాసూక్ అలీ, నౌమాన్ రజాక్, సంజరీ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న సుమారు 200మంది అభ్యర్థులకు రీడింగ్స్ ప్యాడ్‌లను గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు అందజేశారు. అనంతరం అంబేడ్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మల్సూర్, పురుషోత్తం రాజు, నిఖిల్, సంతోష్, కుమార్, కుమారస్వామి, మమత, రాజేష్, సామాజిక వేత్తలు నిమ్మల శ్రీనివాస్, సాగంటి మంజుల తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వరంగల్ బార్ అసోసియేషన్ బాధ్యులు



హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



డీసీసీ భవన్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో..

డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతిని నగరవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీనుల సంక్షేమానికి అంబేడ్కర్ సేవలు, త్యాగాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఆయన ఆశయసాధనకు కృషి చేస్తామని తెలిపారు.

- సాక్షి నెట్‌వర్క్



గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు జగన్మోహన్‌రావు, ప్రవీణ్, తదితరులు



వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది



పీటీసీలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ



టీఎస్ఎస్పీ బెటాలియన్‌లో నివాళులర్పిస్తున్న అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్, వేణుగోపాల్‌రెడ్డి



మడికొండలో నివాళులర్పించి మాట్లాడుతున్న మాజీ మంత్రి విజయరామారావు



హనుమకొండ తహసీల్ కార్యాలయంలో డీఆర్‌ఓ వాసుచంద్ర, తహసీల్దార్ రాజ్‌కుమార్



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్, ప్రజా సంఘాల నాయకులు



హనుమకొండలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



చింతల్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్, తదితరులు



వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



హసన్‌పర్తి: నివాళులర్పిస్తున్న పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు



కాకతీయ యూనివర్సిటీలో అల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



కడిపికొండలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్‌లో భోజనం వడ్డిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వైద్యులు, సిబ్బంది



రామన్నపేట: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు



జక్కలొద్దిలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



కేయూ దూరవిద్య ఆవరణలో..

ప్రగతిశీల భావజాలాన్ని వ్యాప్తి చేయాలి

కేయూ క్యాంపస్: శాస్త్రీయ విజ్ఞానం, ప్రగతిశీల భావజాలాన్ని వ్యాప్తి చేయాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు వి.రామచంద్రం, వై.వెంకయ్య, ఈసం నారాయణ సూచించారు. ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా హనుమకొండలో పబ్లిక్ గార్డెన్ నుంచి వాకింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. అక్కడినుంచి యూనివర్సిటీ స్పోర్ట్స్ గ్రౌండ్‌వరకు కార్యక్రమం కొనసాగింది. అనంతరం మైదానంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జార్జిరెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. సభలో పీడీఎస్‌యూ రాష్ట్ర బాధ్యులు మొగిలి వెంకటరెడ్డి, నర్సింహరావు, భాషబోయిన వేణురాజ్, కేయూ బాధ్యులు శ్రావణ్, రంజిత్, శివ, ప్రవీణ్, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, పీడీఎస్‌యూ పూర్వ కార్యదర్శులు బండి కోటేశ్వర్‌రావు, తీగల జీవన్‌కుమార్, నాయకులు చంద్రమౌళి, రమేష్, నున్నా అప్పారావు, డాక్టర్ సాధు రాజేష్, ఎలకంటి రాజేందర్, వెంకటరమణ, పాలకుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



మార్నింగ్ వాక్‌ను ప్రారంభిస్తున్న రామచంద్రం

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సీపీఎస్ నాయకులు

నయీంనగర్: పాత పెన్షన్ సాధన కొరకు నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు కందుల జీవన్‌కుమార్, కొంపల్లి రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం ఏప్రిల్ 16 ఉదయం ఎంజీఎం కూడలి నుంచి ఏకశిల పార్కు వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ ఉంటుందని, అనంతరం, హనుమకొండ కలెక్టరేట్ వరకు పాదయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లతో పాటు అన్ని సంఘాల బాధ్యులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కె.వెంకటస్వామి, వి.రాజేందర్, డి.శివకోటి, కృష్ణ, చల్లా శ్రీజ్యోతి, కె.శ్రావన్‌కుమార్, రఘుపతి, డాక్టర్ శ్రీలత, నాగరాజు, సదానందం పాల్గొన్నారు.

'మార్చ్'ను విజయవంతం చేయాలి

కేయూ క్యాంపస్: ఈనెల 15న హనుమకొండలో బీజేపీ నిర్వహించనున్న నిరుద్యోగుల మార్చ్‌ను విజయవంతం చేయాలని టీఎస్ జేఏసీ చైర్మన్ డాక్టర్ ఉమాశంకర్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో కేయూ జాక్ ఆధ్వర్యంలో మార్చ్ వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పందించటం లేదని విమర్శించారు. మార్చ్‌లో నిరుద్యోగులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం 3గంటలకు కేయూ ఎస్‌డీఎల్‌సీఈ క్రాస్ నుంచి నిరుద్యోగుల మార్చ్ ప్రారంభం అవుతుందని చెప్పారు. సమావేశంలో కేయూ జేఏసీ చైర్మన్ ప్రేమ్‌సుందర్, జాక్ కన్వీనర్ శ్రీశైలం, బాధ్యులు కాశీ, నవీన్‌యాదవ్, మారుతి, నరేష్, ప్రశాంత్, రాము, వినయ్, ప్రసాద్, రవి, మహిపాల్, వినయ్, వినయ్‌రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉమాశంకర్

హైదరాబాద్‌కు తరలిన నగరవాసులు

హన్మకొండ: హైదరాబాద్‌లో నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నుంచి పలువురు తరలివెళ్లారు. వాహనశ్రేణిని బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ శుక్రవారం ప్రారంభించారు.

హసన్‌పర్తి: మండలానికి చెందిన పలువురు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ రేణుకుంట్ల సునీత, కార్పొరేటర్లు సునీల్, జక్కుల రజిత, దివ్యారాణి తరలివెళ్లారు.

సంక్షిప్తంగా

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కాజీపేట రూరల్: ఆటో యూనియన్ సభ్యుడు డ్రైవర్ మంద రాజయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి రూ.43 వేల ఆర్థిక సాయం శుక్రవారం అందజేసినట్లు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నరహరి, నాతి సత్యనారాయణ, నాయకులు శంకర్‌నాయక్, బొక్కస్వామి, పి.రవి, ఎండీ.నజీరుద్దీన్, సుధాకర్, రఫి పాల్గొన్నారు.

కళాశాలల టాపర్ పల్లవికి చేయూత

కాజీపేట: గతేడాది ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గురుకుల కళాశాలల టాపర్‌గా నిలిచిన విద్యార్థి డప్పు పల్లవికి కాజీపేట 61వ డివిజన్ సిద్ధార్థనగర్ బాబుక్యాంపులో కార్పొరేటర్ ఎలకంటి రాములు రూ.5వేల ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కోటిలింగం, న్యాయవాది కుమ్మరి సాంబయ్య, జి.రమేష్, చంద్రమౌళి, మహేందర్, రమాదేవి పాల్గొన్నారు.

అంబేడ్కర్ పేరుతో బీఆర్‌ఎస్ రాజకీయాలు

కాశిబుగ్గ: అధికారంలోకి వచ్చిన నాటినుంచి అంబేడ్కర్ జయంతి రోజు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేయని సీఎం కేసీఆర్.. ఎన్నికలు సమీపిస్తుండడంతో అంబేడ్కర్ పేరుతో రాజకీయాలు చేస్తున్నారని వరంగల్ తూర్పు బీజేపీ నాయకుడు కుసుమ సతీష్ ఆరోపించారు. ఈమేరకు కాశిబుగ్గ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం సతీష్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, బాకం హరిశంకర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

హన్మకొండ: అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరు పాటుపడాలని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కె.ఆర్.నాగరాజు సూచించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ చౌరస్తా నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు శుక్రవారం శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అంబేడ్కర్ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రాతు రమేష్‌కుమార్, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, బందెల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో రక్తదాన శిబిరం

వరంగల్ అర్బన్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం ఆవరణలో జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రధాన కార్యాలయం ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి అడిషనల్ కమిషనర్ రవీందర్ యాదవ్, డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, ఇతర విభాగాల ఉన్నతాధికారులు, బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి బాకం సంతోష్‌కుమార్, తదితరులు రక్తదానం చేయగా, ఎస్‌ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌ఓ రాజేష్, సీహెచ్‌ఓ శ్రీనివాసరావు, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌ఓ శంకర్‌లింగం, జేఏసీ అధ్యక్షుడు గౌరీ శంకర్, నాయకులు ధర్మరాజు, గోల్కొండ శ్రీను, రాజారపు భాస్కర్, బొట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఖిలా వరంగల్: ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఎంఏ.జబ్బార్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం ఈద్గా మసీదులో తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేద మహిళలు, ముస్లిం మహిళలు, పారిశుధ్య మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.

భట్టి పర్యటనను విజయవంతం చేయాలి

కాజీపేట: హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్‌ను పశ్చిమ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ.అంకుస్ పిలుపునిచ్చారు. కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి కాలనీలో కార్యకర్తలతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీ.రాజు, ఇప్ప శ్రీకాంత్, మేకల ఉపేందర్, పి.ఆంజనేయులు, లలిత, బాబురావు, ఎస్.రాంకీ, క్రాంతిభరత్, రహమతుల్లా పాల్గొన్నారు.

బీజేపీతోనే నగరాభివృద్ధి

ఖిలా వరంగల్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమని, బీజేపీతోనే నగరాభివృద్ధి జరగనుందని బీజేపీ నేతలు గంట రవికుమార్, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ధీమావ్యక్తం చేశారు. వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో వాడవాడకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ కేంద్రం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రత్నం సతీష్‌షా, రంజిత్, బైరిశ్యామ్, సుందర్, గోక వెంకట్, సతీష్, శివప్రసాద్, కోమాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

ఖిలా వరంగల్: ఓవర్ లోడుతో తరచుగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఈక్రమంలో విద్యుత్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని సామాజిక న్యాయవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు 39వ డివిజన్ విద్యానగర్ కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఐలయ్య, జక్కయ్య, భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

కాజీపేట: కాజీపేట పట్టణానికి చెందిన కార్మిక సంఘం నాయకుడు ఇమ్మడి రవి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో భవన నిర్మాణరంగ కార్మిక సంఘం అధ్యక్షుడు ఇమ్మడి రాజు, సందెల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువతి అదృశ్యం

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ శుక్రవారం రాత్రి తెలిపారు. సంగి ప్రవళిక (34) మతిస్థిమితం సరిగా లేదు. ఈనెల 12న సాయంత్రం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆచూకీ లభించపోవడంతో తల్లి సంగి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బెదిరించి నగదు, మొబైల్ అపహరణ

ఖిలా వరంగల్: ఓ యువకుడి మరో ఇద్దరు యువకులు మాయమాటలు చెప్పి, బెదిరించి అతని వద్ద నుంచి మొబైల్, రూ.6వేలు నగదు అపహరించారు. ఈఘటన గురువారం అర్ధరాత్రి ఉర్సు బీరన్నకుంట కరీమాబాద్‌లో జరిగింది.

మద్యం మత్తులో వీరంగం

ఖిలా వరంగల్: వరంగల్ 39వ డివిజన్ జన్మభూమి జంక్షన్‌లో శుక్రవారం రాత్రి మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించారు. కత్తులతో దాడి చేసుకోగా రాకేష్‌కు తీవ్రగాయాలు అయ్యాయి.

అంబేడ్కర్ జీవితమంతా పోరాటమే



హన్మకొండ చౌరస్తా: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బాల్యం నుంచి తుదిశ్వాస వరకు పోరాటమే చేశారని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ సూచించారు. హనుమకొండ 5వ డివిజన్ కుమార్‌పల్లిలోని బుద్ధభవన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు శుక్రవారం రాత్రి ముగిశాయి. అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బీఆర్.అంబేడ్కర్, విశ్లేషకులు డాక్టర్ రాజ్‌సిద్ధార్థ్, లెనిన్, కార్యదర్శి వంగల సుదర్శన్, కోశాధికారి పీసరి లక్ష్మణ్, గౌరై రవికుమార్, రాజలింగం, గోకారపు శ్యాం, సారయ్య, గణేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.